



హైదరాబాద్‌లో ఈ నెల ఆరో తేదీన తన కుమారుడు రాహుల్ వివాహానికి రావాలని ఆహ్వానిస్తూ కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు శనివారం ప్రగతిభవన్‌లో పెండ్లి పత్రికను అందజేస్తున్న తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు పెండ్లి పత్రికను శనివారం ప్రగతిభవన్‌లో అందజేస్తున్న ఎంపీ పసునూరి దయాకర్ దంపతులు

# తెలంగాణ తీర్పు నేడే



సిద్దిపేట ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ సెంటర్‌లో టేబుళ్లను ఏర్పాటు చేస్తున్న అధికారులు, సిబ్బంది

మొదటిపేజీ తరువాయి...

కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటుచేయడంతోపాటు అభ్యర్థులు, ఏజెంట్లు సహా పాస్‌లు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తారు. ఇతరుల ప్రవేశంపై నిషేధం విధించారు. అలాగే, అగ్గిపెట్టె, ఆయుధాలు, పేలుడు పదార్థాలను కౌంటింగ్ కేంద్రాల్లోకి నిషేధించారు. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లనూ నిషేధించారు. ఒక్కో టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్ (గెజిటెడ్ ఆఫీసర్, లేక ఆ సమాన హోదాగల అధికారి), ఒక కౌంటింగ్ అసిస్టెంట్, కౌంటింగ్ సిబ్బంది, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు. బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం టేబుళ్ల వద్ద ఒక సహాయక రిటర్నింగ్ అధికారి, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్ (గెజిటెడ్ ఆఫీసర్, లేక ఆ సమాన హోదాగల అధికారి), ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు (గెజిటెడ్ ఆఫీసర్, లేక ఆ సమాన హోదాగల అధికారి), ఒక మైక్రో అబ్జర్వర్ చొప్పున నియమించారు. గతానికి భిన్నంగా ఈసారి పోస్టల్ బ్యాలెట్ల కోసం ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేశారు. 500 ఓట్లకు ఒకటి చొప్పున మొత్తం 131 టేబుళ్లను ఏర్పాటుచేశారు. ఈవీఎంల కౌంటింగ్ పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేయాలని నిర్ణయించారు. ఒకవేళ ఈవీఎంల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకుంటే, చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపును నిలిపివేసి, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును పూర్తిచేయాలని, ఆ తర్వాతే చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపు చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

### జూబ్లీహిల్స్‌లో 26 రౌండ్లు, భద్రాచలంలో 13 రౌండ్లు

మధ్యాహ్నం ఒంటిగంట వరకు తొలి ఫలితం రానుండగా, సాయంత్రానికి పూర్తిస్థాయిలో ఫలితాలు వెల్లడవుతాయని ఎన్నికల అధికారులు తెలిపారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి తదితర నియోజకవర్గాల్లో 28 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేశారు. మిగిలిన చోట్ల 14, 20 చొప్పున ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్‌లో అత్యధికంగా 26 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనుండగా, యాకుత్‌పురా, కరీంనగర్, ఇబ్రహీంపట్నం తదితర నియోజకవర్గాల్లో 25 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనున్నది. భద్రాచలం 13, అశ్వారావుపేటలో 14, చార్మినార్‌లో 15, ఆర్మూర్‌లో 16 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుంది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్‌కేంద్రాల్లో గత నెల 30న పోలింగ్ పూర్తికాగా, 119 నియోజకవర్గాల్లో 2,290 మంది అభ్యర్థులు తమ భవితవ్యం కోసం ఎదురుచూస్తున్నారు.

### ఓట్ల లెక్కింపు వివరాలు

- నియోజకవర్గాలు- 119
- లెక్కింపు కేంద్రాలు- 119
- లెక్కింపు జరిగే ప్రాంతాలు- 49
- తక్కువ ఓటర్లున్న నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రంలో టేబుళ్లు- 14
- ఎక్కువ ఓటర్లున్న నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రంలో టేబుళ్లు- 28
- ఓట్ల లెక్కింపు కోసం మొత్తం టేబుళ్లు - 1,798
- 119 నియోజకవర్గాల లెక్కింపునకు మొత్తం రౌండ్లు - 2,417
- జూబ్లీహిల్స్‌లో అత్యధికంగా రౌండ్లు - 26
- భద్రాచలంలో అత్యల్పంగా రౌండ్లు -13
- పోటీలో ఉన్న అభ్యర్థులు - 2,290
- రెండు లక్షల లోపు ఓటర్లున్న స్థానాలు- 9
- నాలుగు నుంచి ఏడున్నర లక్షల ఓటర్లున్న స్థానాలు - 10

### ఓట్ల లెక్కింపు కేంద్రాలివీ

| జిల్లా | నియోజకవర్గం | కౌంటింగ్ కేంద్రం |
|---|---|---|
| ఆసిఫాబాద్ | సిర్పూర్ | |
| | ఆసిఫాబాద్ | ఎస్సీ బాలుర గురుకుల జూనియర్ కాలేజీ, ఆసిఫాబాద్ |
| మంచిర్యాల | చెన్నూర్ | |
| | బెల్లంపల్లి | |
| | మంచిర్యాల | అయిజా ఇంజినీరింగ్ కాలేజీ, ముల్‌కల్ల గ్రామం |
| ఆదిలాబాద్ | ఆదిలాబాద్ | |
| | బోథ్ | టీటీడీసీ సెంటర్, ఆదిలాబాద్ |
| నిర్మల్ | ఖానాపూర్ | |
| | నిర్మల్ | |
| | ముథోల్ | ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, నిర్మల్ |
| నిజామాబాద్ | ఆర్మూర్ | |
| | బోధన్ | |
| | బాన్సువాడ | |
| | నిజామాబాద్ అర్బన్ | |
| | నిజామాబాద్ రూరల్ | |
| | బాల్కొండ | ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, నిజామాబాద్ |
| కామారెడ్డి | జుక్కల్ | |
| | ఎల్లారెడ్డి | |
| | కామారెడ్డి | ఏఎంసీ గోదాం, అడ్లూర్ రోడ్, కామారెడ్డి |
| జగిత్యాల | కోరుట్ల | |
| | జగిత్యాల | |
| | ధర్మపురి | వీఆర్కే ఇంజినీరింగ్ కాలేజీ, నూకపల్లి గ్రామం, జగిత్యాల జిల్లా |
| పెద్దపల్లి | రామగుండం | |
| | మంథని | |
| | పెద్దపల్లి | జేఎన్టీయూహెచ్, మంథని |
| కరీంనగర్ | కరీంనగర్ | |
| | చొప్పదండి | |
| | మానకొండూరు | |
| | హుజురాబాద్ | ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ |
| సిరిసిల్ల | వేములవాడ | |
| | సిరిసిల్ల | ఎస్సీ గురుకుల పాఠశాల, బద్దెనపల్లి గ్రామం |
| సంగారెడ్డి | నారాయణఖేడ్ | |
| | అందోల్ | |
| | జహీరాబాద్ | |
| | సంగారెడ్డి | |
| | పటాన్‌చెరు | గీతం యూనివర్సిటీ, రుద్రారం గ్రామం |
| మెదక్ | మెదక్ | |
| | నర్సాపూర్ | వైపీఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హవేలీఘన్‌పూర్ |
| సిద్దిపేట | హుస్నాబాద్ | |
| | సిద్దిపేట | |
| | దుబ్బాక | |
| | గజ్వేల్ | ఇందూర్ ఇంజినీరింగ్ కాలేజీ, పొన్నాల గ్రామం |
| రంగారెడ్డి | ఇబ్రహీంపట్నం | సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీ, మంగళ్‌పల్లి |
| | ఎల్బీ నగర్ | సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం |
| | మహేశ్వరం | సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీ, మంగళ్‌పల్లి |
| | రాజేంద్రనగర్ | లార్డ్స్ ఇంజినీరింగ్ కాలేజీ, హిమాయత్‌సాగర్ |
| | శేరిలింగంపల్లి | జీఎంసీ బాలయోగి స్టేడియం, గచ్చిబౌలి |
| | చేవెళ్ల | లార్డ్స్ ఇంజినీరింగ్ కాలేజీ, హిమాయత్‌సాగర్ |
| | కల్వకుర్తి | సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీ, మంగళ్‌పల్లి |
| | షాద్‌నగర్ | లార్డ్స్ ఇంజినీరింగ్ కాలేజీ, హిమాయత్‌సాగర్ |
| వికారాబాద్ | పరిగి | |
| | వికారాబాద్ | |
| | తాండూర్ | |
| | కొడంగల్ | ఏఎంసీ గోదాం, పరిగి |
| మేడ్చల్ | మేడ్చల్ | |
| | మల్కాజిగిరి | |
| | కుత్బుల్లాపూర్ | |
| | కూకట్‌పల్లి | |
| | ఉప్పల్ | హోలీమేరి ఇంజినీరింగ్ కాలేజీ, బోగారం గ్రామం |
| హైదరాబాద్ | ముషీరాబాద్ | ఏవీ కాలేజీ, దోమలగూడ |
| | మలక్‌పేట | ఇండోర్ స్టేడియం, అంబర్‌పేట |
| | అంబర్‌పేట | రెడ్డి ఉమెన్స్ కాలేజీ, నారాయణగూడ |
| | ఖైరతాబాద్ | కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం, యూసఫ్‌గూడ |
| | జూబ్లీహిల్స్ | కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం, యూసఫ్‌గూడ |
| | సనత్‌నగర్ | కామర్స్ కాలేజీ, ఉస్మానియా యూనివర్సిటీ |
| | నాంపల్లి | జేఎన్ఏ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, మాసబ్‌ట్యాంక్ |
| | కార్వాన్ | ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, మాసబ్‌ట్యాంక్ |
| | గోషామహల్ | తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి |
| | చార్మినార్ | కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీ, నాంపల్లి |
| | చాంద్రాయణగుట్ట | నిజాం కాలేజీ, బషీర్‌బాగ్ |
| | యాకత్‌పుర | వనితా మహావిద్యాలయ, నాంపల్లి |
| | బహదూర్‌పుర | ఆరోరా లీగల్ సైన్స్ అకాడమి, బండ్లగూడ |
| | సికింద్రాబాద్ | జీ రాంరెడ్డి దూరవిద్యాకేంద్రం, ఓయూ |
| | కంటోన్మెంట్ | వెస్లీ కాలేజీ |
| నారాయణపేట | నారాయణపేట | |
| | మక్తల్ | శ్రీదత్తా బృందావన్ కాలేజీ, సింగారం క్రాస్‌రోడ్ |
| మహబూబ్‌నగర్ | మహబూబ్‌నగర్ | |
| | జడ్చర్ల | |
| | దేవరకద్ర | పాలమూరు యూనివర్సిటీ |
| నాగర్‌కర్నూల్ | నాగర్‌కర్నూల్ | |
| | అచ్చంపేట | |
| | కొల్లాపూర్ | ఏఎంసీ గోదాం, నల్లికొండ |
| వనపర్తి | వనపర్తి | న్యూ ఏఎంసీ గోదాం, చిట్యాల |
| గద్వాల | గద్వాల | |
| | అలంపూర్ | ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, గోన్‌పాడ్ |
| నల్లగొండ | దేవరకొండ | |
| | నాగార్జునసాగర్ | |
| | మిర్యాలగూడ | |
| | నల్లగొండ | |
| | మునుగోడు | |
| | నకిరేకల్ | రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ గోదాం, దుప్పలపల్లి |
| సూర్యాపేట | హుజూర్‌నగర్ | |
| | కోదాడ | |
| | సూర్యాపేట | |
| | తుంగతుర్తి | ఏఎంసీ గోదాం, సూర్యాపేట |
| భువనగిరి | భువనగిరి | ఆరోరా కాలేజీ, రాయ్‌గిరి |
| | ఆలేరు | అరోరా కాలేజీ, రాయ్‌గిరి |
| | జనగామ | వీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీ, పెంబర్తి |
| జనగామ | స్టేషన్ ఘన్‌పూర్ | |
| | పాలకుర్తి | వీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీ, పెంబర్తి |
| మహబూబాబాద్ | డోర్నకల్ | |
| | మహబూబాబాద్ | ఎస్సీ గురుకుల పాఠశాల, మహబూబాబాద్ |
| వరంగల్ | నర్సంపేట | |
| | వరంగల్ ఈస్ట్ | |
| | వర్ధన్నపేట | ఏఎంసీ గోదాం, ఎనుమాముల మార్కెట్ |
| హనుమకొండ | పరకాల | |
| | వరంగల్ వెస్ట్ | ఏఎంసీ గోదాం, ఎనుమాముల మార్కెట్ |
| భూపాలపల్లి | భూపాలపల్లి | సీఈఆర్ క్లబ్, అంబేద్కర్ స్టేడియం |
| ములుగు | ములుగు | కలెక్టరేట్, ములుగు |
| కొత్తగూడెం | పినపాక | |
| | ఇల్లందు | |
| | కొత్తగూడెం | |
| | అశ్వారావుపేట | |
| | భద్రాచలం | అను బోస్, ఇంజినీరింగ్ కాలేజీ, పాల్వంచ |
| ఖమ్మం | ఖమ్మం | |
| | పాలేరు | |
| | మధిర | |
| | వైరా | |
| | సత్తుపల్లి | శ్రీచైతన్య ఇంజినీరింగ్ కాలేజీ, పాన్నెకల్ |

## కౌంటింగ్‌కు 23 వేల మందితో భద్రత

- పటాకులు.. మద్యంపై నిషేధం
- రేపు ఉదయం వరకూ అమలులో కోడ్
- రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్
- డీజీపీ అంజనీకుమార్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణవ్యాప్తంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశామని, సుమారు 23వేల మంది సిబ్బందితో పహారా నిర్వహిస్తున్నామని డీజీపీ అంజనీకుమార్ శనివారం తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిధిలో, రహదారులపై పటాకులు కాల్చేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించాలని అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉంచేందుకు అందరూ సహకరించాలని కోరారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అనుమతి ఉన్నవారు తప్ప ఇతరులు ఆ పరిసరాల్లోకి రావొద్దని చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజున మద్యం అమ్మకాలను ఎన్నికల సంఘం నిలిపివేసింది. ఈ నిషేధం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.



### అప్రమత్తంగా పోలీసులు

ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీజీపీ అంజనీకుమార్ టెలికాన్ఫరెన్స్ ద్వారా కోరారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకూ ఎప్పటికప్పుడు స్పెషల్ బ్రాంచ్‌కు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లోకి పౌరులెవరూ రాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉందన్నారు. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే పికెట్‌ను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థులకు, వారి ఆస్తులకు సైతం భద్రత కల్పించాలని తెలిపారు. రాళ్లు రువ్వడం, ఆస్తులు ధ్వంసం చేయడం వంటి ఘటనలపై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాల్లోని పోలీసు ఉన్నతాధికారులు ఇరు పక్షాల రాజకీయ నాయకులతో మాట్లాడుతూ, సమన్వయం చేసుకోవాలని చెప్పారు. కోడ్ ఎత్తివేసే వరకూ, ముఖ్యంగా ఆది, సోమవారాలు ఎన్నికల సంఘం నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

### కౌంటింగ్ కేంద్రాల వద్ద అగ్నిమాపక సేవలు

ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పాటు అగ్నిమాపకశాఖ సిబ్బంది సైతం విధులు నిర్వర్తించనున్నది. కౌంటింగ్ కేంద్రాల్లో ఫైర్ టెండర్లు, మిస్ట్ బుల్లెట్లు, మంటలు ఆర్పివేసే సిబ్బందిని మోహరించినట్టు ఆ శాఖ ఏడీజీ వై నాగిరెడ్డి తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎప్పటికిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్టు తెలిపారు. సుమారు 300 మంది సిబ్బందితో, ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

## ప్రజాసమస్యలపై చర్చ జరగాలి

- రైతుకు ఎమ్మెస్పీపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలి
- ధరలు.. నిరుద్యోగంపై చర్చించాలి
- అఖిలపక్ష సమావేశంలో నామా



హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారం కోసం నిర్ణయాలు చేసే వేదికగా పార్లమెంట్ సమావేశాలు సాగాలని బీఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత నామా నాగేశ్వర్‌రావు స్పష్టంచేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాలపై కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ప్రహ్లాద్ జోషి శనివారం ఢిల్లీలోని లైబ్రరీ భవన్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో నామా పలు అంశాలను లేవనెత్తారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, ప్రజాసమస్యలపై చర్చ జరగాలని కోరారు. పండించిన పంటలపై రైతుకు కనీస మద్దతు ధర విషయంలో తమ పార్టీ మొదటి నుంచి చేస్తున్న డిమాండ్‌పై కనీసం ఈ సమావేశాల్లోనైనా చర్చించాలని డిమాండ్ చేశారు. కేంద్రం మొదటి నుంచి తమ అనుకూల బిల్లులను ఆమోదించుకొనేందుకు మాత్రమే సమావేశాలు నిర్వహిస్తున్నదని, ప్రజాసమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి మార్గం వేసేందుకు నిర్వహించటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రానికి సంబంధించి పెండింగులో ఉన్న నిధులు విడుదలలో వివక్ష ప్రదర్శిస్తూ కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు.

## 15 నాటికి అయోధ్య ఎయిర్‌పోర్ట్ తొలిదశ పూర్తి

అయోధ్య, డిసెంబర్ 2: అయోధ్యలో నిర్మితమవుతున్న అంతర్జాతీయ విమానాశ్రయం తొలిదశ పనులు ఈ నెల 15 నాటికి పూర్తవుతాయని యూపీ సీఎం ఆదిత్యనాథ్ తెలిపారు. ఇక్కడ నిర్మితమవుతున్న మర్యాద పురుషోత్తమ్ శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయ పనులను కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, వీకే సింగ్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ విమానాశ్రయ మొదటి దశ జనవరి 22న అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం కంటే నెల ముందే పూర్తవుతాయని చెప్పారు. అతి త్వరలోనే రెండో దశ నిర్మాణానికి అనుమతి వస్తుందని తెలిపారు.

## కామన్ లా అడ్మిషన్ టెస్ట్‌కు 139 పరీక్షాకేంద్రాలు

**24.5 శాతం పెరిగిన దరఖాస్తులు**

హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) పరీక్ష ఆదివారం నిర్వహించనున్నారు. లక్ష మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానుండగా, ఈ పరీక్ష నిర్వహణకు 139 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేసినట్టు కన్సార్షియం ఆఫ్ నేషనల్ లా యూనివర్సిటీస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ విజేందర్‌కుమార్ తెలిపారు. ఈ ఏడాది క్లాట్ పరీక్షకు రికార్డుస్థాయిలో 24.5 శాతం అధికంగా దరఖాస్తులు వచ్చాయి. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు 34.7శాతం పెరగగా, పోస్టు గ్రాడ్యుయేషన్ అప్లికేషన్లు 25.8 శాతం పెరిగాయి. క్లాట్ పరీక్షను గతంలో జూన్‌లో నిర్వహించనుండగా, ఇప్పుడు డిసెంబర్‌కు మార్చడంతో డిమాండ్ ఏర్పడింది.

## చలి వణుకు

| | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| రంగారెడ్డి | 14.0°c | 34.2°c |
| మెదక్ | 15.7°c | 33.6°c |
| ఆదిలాబాద్ | 18.1°c | 35.6°c |
| వరంగల్ | 19.0°c | 32.0°c |
| నిజామాబాద్ | 20.3°c | 32.3°c |
| హైదరాబాద్ | 20.6°c | 29.8°c |
| కరీంనగర్ | 21.0°c | 32.0°c |
| మహబూబ్‌నగర్ | 21.6°c | 31.0°c |
| ఖమ్మం | 23.0°c | 33.0°c |
| నల్లగొండ | 23.3°c | 35.1°c |

## నిపుణ — విద్య, ఉద్యోగ సమాచారం

### ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు

**హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇన్నోవేటివ్ లెర్నింగ్ అండ్ టీచింగ్ కింది ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- కోర్సులు: సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సెస్ విత్ పైథాన్ ప్రోగ్రామింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్
- అర్హతలు: డిప్లొమా, యూజీ, పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
- కోర్సు కాలవ్యవధి: ఆరునెలలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 15
- వెబ్‌సైట్: https://www.jntuh.ac.in

### సీసీఎల్‌లో...

**సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (సీసీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 261
- పోస్టులు: జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (ట్రెయినీ)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 23
- వెబ్‌సైట్: https://www.centralcoalfields.in

### ఎయిమ్స్‌లో..

**పట్నాలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 90
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 10
- వెబ్‌సైట్: https://aiimspatna.edu.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- బయాలజీ, ఫిజిక్స్, గణితం (గ్రూప్స్, డీఎస్సీ) కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.